ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పల్లా నీలిమ

పట్టణంలో బీఆర్ఎస్ ప్రచార హోరు..

వార్డులను చుట్టేస్తున్న పల్లా సతీమణి

ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ జమున, మహిళలు

జనగామ, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ బీఆర్ఎస్ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు నాయకులు ఇంటింటా ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. మంగళవారం 22వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని ప్రారంభించి స్థానిక కౌన్సిలర్ బాల్దె కమలమ్మతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి ప్రజలు, మహిళలు, లబ్ధిదారుల నుంచి అనూహ్య స్పందన లభించింది. 21వ వార్డులో కౌన్సిలర్ కర్రె శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మామిడాల రాజు, ఉల్లెంగుల దిలీప్, మంగ రామకృష్ణ, చిర్ర బీరయ్య, బాల్దె వెంకటేశం, కర్రె సిద్ధులు, చిన్నం రాజు, రాజబోయిన శ్రీశైలం పాల్గొన్నారు. 26, 27వ వార్డులు సహా వాసవికాలనీ ఫేజ్-1, ఫేజ్-2లో వ్యాపార, వాణిజ్య సంస్థల యజమానులను మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున ఆధ్వర్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ అధ్యక్షుడు పజ్జూరి గోపయ్య, అధ్యక్షుడు పోకల లింగయ్య, గట్టు వెంకన్న తదితరులు వారిని కలిసి కారు గుర్తుకు ఓటేసి పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. 16వ వార్డులో కౌన్సిలర్ బండ పద్మ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు.

ఘనంగా బాలల దినోత్సవం

జనగామ చౌరస్తా/బచ్చన్నపేట/తరిగొప్పుల, నవంబర్ 14 : బాలల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జనగామ పట్టణ కేంద్రంలోని ఎస్‌పీఆర్ హైస్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్, సాన్‌మారియా హైస్కూల్, ఏకశిల పబ్లిక్ స్కూల్, ఏకశిల హైస్కూల్, సెయింట్ పాల్స్ హైస్కూల్, శ్రీ అరబిందో హైస్కూల్‌లో వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీవాణి ఉన్నత పాఠశాలలో, తరిగొప్పుల మండల కేంద్రంతో పాటు అంకుషాపూర్‌లో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. తరిగొప్పులలో సర్పంచ్ ముక్కెర బుచ్చిరాజ్‌యాదవ్, ఉపసర్పంచ్ పోగుల చంద్రమౌళి, ఉపాధ్యాయులు కరుణ, కార్తీక్, రామచంద్రం, చిరంజీవి, లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పల్లాకు స్వాగతం పలుకుతున్న ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి


పల్లా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీకి చెందిన నాయకులు, యువత

పార్టీలు మారే వ్యక్తి సేవ చేస్తాడా..?

- ప్రతి ఎన్నికకు ఓ పార్టీ మారిన ఊసరవెల్లి కొమ్మూరి ప్రతాపరెడ్డి
- నన్ను ఏ ఊరు అని అడగడం సిగ్గుచేటు..
- దమ్ముంటే అభివృద్ధిలో పోటీపడు.. సేవలో పాల్గొను..
- జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- బచ్చన్నపేటలో ఇంటింటా ప్రచారం
- అడుగడుగునా హారతులతో ఘన స్వాగతం..

బచ్చన్నపేట, నవంబర్ 14 : ''ఊసరవెల్లిలా రంగులు మార్చే వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థి.. నన్ను నీది ఏ ఊరని అడుగుతున్నాడు.. తెలంగాణ పోరాటం చేసినప్పుడు అతడికి ఓట్లేస్తే వైఎస్సార్‌సీపీకి అమ్ముడుపోయిండు.. ఆ పార్టీ నుంచి బీఆర్ఎస్, అక్కడ నుంచి బీజేపీకి ఇప్పుడేమో కాంగ్రెస్‌లోకి.. అంటే ఒక్కో ఎన్నికలప్పుడు ఒక్కో పార్టీ మారే వ్యక్తి ప్రజలకు సేవ చేస్తాడంటే నమ్ముదామా'' అని కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డిపై జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విరుచుకుపడ్డారు. మంగళవారం బచ్చన్నపేట మండలంలో పడమటికేశ్వాపూర్, నాగిరెడ్డిపల్లి, గంగాపూర్, నక్కవానిగూడెం, సదాశివపేట, నారాయణపూర్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లో దేవాలయాల్లో ఆయన పూజలు చేశారు. మసీదుల్లో టోపీలు ధరించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్లు ఇప్పించే బాధ్యత నాదే అన్నారు. అర్హులకు గృహలక్ష్మి కింద ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో ప్రజా సమస్యలను దగ్గరుండి పరిష్కరిస్తామన్నారు. జరిగిన అభివృద్ధి నిజమైతే మూడోసారి సీఎంగా కేసీఆర్ కారుగుర్తుకు ఓటేయ్యాలని ఓటర్లను కోరారు. ముఖ్యంగా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కొమ్మూరి ప్రతాపరెడ్డి తనది లోకల్ కాదు ఆంధ్రా నుంచి వచ్చి పోటీలో ఉన్నట్లు మాట్లాడడం సిగ్గు చేటన్నారు. నాది తరిగొప్పులకు పక్కనే ఉన్న సోడాషపల్లి గ్రామమన్నారు. అర్థరహిత ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడం అవివేకమన్నారు. దమ్ముంటే అభివృద్ధిలో పోటీ పడాలన్నారు. ఘట్‌కేసర్‌లోని తన నీలిమా ఆసుపత్రిలో నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇన్ని మంచి పనులు చేస్తున్న కేసీఆర్‌ను ఆశీర్వదించాలని, ఆయనే మీకు సేవ చేసేందుకు నన్ను పంపించారని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు.

పల్లాకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు..

మంగళవారం మండలంలోని ఆరు గ్రామాల్లో నిర్వహించిన పల్లాకు ప్రజలకు బ్రహ్మరథం పట్టారు. ఏ ఊరికి వెళ్లినా అడుగడుగునా హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. పడమటికేశ్వాపూర్‌లో ఇంటింటా మహిళలు బతుకమ్మ, బోనాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, చల్లా సక్కుబాయి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, బాలామల్లు, తిరుపతిరెడ్డి, చంద్రారెడ్డి, కృష్ణంరాజు, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గంగం సతీశ్‌రెడ్డి, దూడల కనుకయ్య, ఉపేందర్‌రెడ్డి, నరేందర్, షబ్బీర్, జావీద్, వినోద్, జిల్లా సందీప్, సందీప్‌గౌడ్, ఫిరోజ్, ప్రతాపరెడ్డి, మధు, నరెడ్ల బాల్‌రెడ్డి, వెంకట్, స్వామి, ముశిని రాజుగౌడ్, మద్దికుంట రాధ, మల్లారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నీల రమేశ్, మహేందర్‌రెడ్డి, గోపాల్, నరేందర్, ముత్యంరెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, సిద్ధిరాంరెడ్డి, పూర్ణచందర్, భవాని, శశిధర్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, తిరుపతి, ప్రభికర్, వినయ్, సుశీల, రవీందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మాధవి, సంజీవరెడ్డి, భూపాల్, గోవర్ధన్‌రెడ్డి, యాదగిరి, ఆజీం, సిద్ధారెడ్డి, కిష్టయ్య, సర్దార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు..

బచ్చన్నపేట మండలంలోని బచ్చన్నపేట, బసిరెడ్డిపల్లి, పడమటికేశ్వాపూర్, గంగాపూర్, నక్కవానిగూడెం, సదాశివపేట, నారాయణపూర్ గ్రామాల్లోని వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు మంగళవారం పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బచ్చన్నపేటలో బీఆర్ఎస్ యూత్ నాయకులు జిల్లా సందీప్ ఆధ్వర్యంలో 200మంది యువకులు కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. కోన అభి, శివకుమార్, సాయి, ఆశోక్, కార్తిక్, సిద్ధులు, వినయ్‌లతో పాటు రెండు వందల మంది పార్టీలో చేరారు. పడమటికేశ్వాపూర్‌లో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు చల్లా తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పలు పార్టీలతోపాటు కొత్త ఓటర్లు బీఆర్ఎస్‌లో చేరారు. వనం చంద్రం, వనం కృష్ణ, భాస్కర్, కిరణ్, వినయ్, నవీన్, రాజు, బాలకృష్ణ, భరత్, నరేశ్, శేఖర్‌రెడ్డి, అశోక్, శేఖర్, సుమన్‌లతోపాటు యువకులు గులాబీ గూటికి చేరారు. గంగాపూర్, నక్కవానిగూడెం, నారాయణపూర్‌లో పలువురు పల్లా సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిల్లా రాజయ్య, ఉపసర్పంచ్ హరికృష్ణ, ప్రతాపరెడ్డి, సిద్ధిరాంరెడ్డి, గుర్రపు బాలరాజు, వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, షబ్బీర్, పడిగెల కరుణాకర్‌రెడ్డి, యాకంరెడ్డి, సిద్ధులు, సందీప్, ఆజీం, నరేందర్, జావీద్, మండల ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

అభివృద్ధిని వివరిస్తూ..

'పల్లా' గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం

జనగామ చౌరస్తా, నవంబర్ 14 : జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని 30 వార్డుల్లో మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమునాలింగయ్య, వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు తాళ్ల సురేశ్‌రెడ్డి, మల్లవరం అరవింద్‌రెడ్డి, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బండ పద్మాయాదగిరిరెడ్డి, పగిడిపాటి సుధాసుగుణాకర్‌రాజు, వాంకుడోత్ అనిత, దేవరాయ నాగరాజు, నీల శ్రీజ, పాక రమ, గుర్రం భూలక్ష్మీనాగరాజు, మల్లిగారి చంద్రకళారాజు, పేర్ని స్వరూప, మారబోయిన పాండు, జూకంటి లక్ష్మి, కర్రె శ్రీనివాస్, బాల్దె కమలమ్మ, సమద్, ముస్త్యాల దయాకర్, బొట్ల శ్రీనివాస్‌తో ఆయా వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి నేతృత్వంలో బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేపట్టారు. అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని 19వ వార్డు కౌన్సిలర్ బండ పద్మాయాదగిరిరెడ్డి అన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ 1వ వార్డు మాజీ కౌన్సిలర్ కన్నారపు ఉపేందర్, వార్డు అధ్యక్ష కార్యదర్శులు తాళ్లపల్లి సురేశ్, మోతె ఐలయ్య, చింతల మహేశ్, యాదగిరి, రాజేందర్, ప్రదీప్, వంశీ కృష్ణ, దుర్గా ప్రసాద్, చంద్రకాంత్, విష్ణు, సంపత్, ఉపేందర్, స్వామి, రాజు, రమేశ్, బాలరాజు, ఐలయ్య, సురేశ్, 3వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు ఎండీ మతినా అబ్బాస్, అంబటి రాజయ్య, ఏదునూరి బుచ్చయ్య, సామల విష్ణు మూర్తి, బక్క రవి, మచ్చ కుమార్, ఖాదర్, అంజాజీ, ఎడ్ల రాజేశ్వర్, 4వ వార్డు మాజీ కౌన్సిలర్ కొన్నాల జనార్దన్‌రెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు జూకంటి మధుసూదన్, బుగ్గ శంకర్, వంశీ, యాకూబ్, కృష్ణప్రసాద్, మనీశ్, 19వ వార్డు నాయకులు కేశవరెడ్డి, వాసంతి, ప్రేమలత, మంజుల, అనూష, రాధిక, విజయ, సాయి కుమార్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న 19వ వార్డు కౌన్సిలర్ బండ పద్మాయాదగిరిరెడ్డి, పసరమడ్లలో పూజలు చేస్తున్న నాయకులు

ఆలయంలో ప్రత్యేక పూజలు..

జనగామ రూరల్ : పసరమడ్ల గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయకులు పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. పల్లా విజయం సాధిస్తే ప్రతి గ్రామం అభివృద్ధిలో దూసుకుపోతుందని సర్పంచ్ శివరాత్రి స్వప్నారాజు తెలిపారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు పల్లా గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పొన్నాల

జనగామ చౌరస్తా/బచ్చన్నపేట, నవంబర్ 14 : పాలఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంతో పాటు బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్‌లో పాల ఉత్పత్తిదారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో రైతులు అండగా నిలువాలన్నారు. అనంతరం పాడి రైతులకు రావాల్సిన రూ.4 ప్రోత్సాహం ఇప్పించాలని పొన్నాలకు వినతిపత్రం అందజేశారు. విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ప్రోత్సాహకం అందేలా చూస్తానని తెలిపారు. జిల్లా కేంద్రంలో పాల ఉత్పత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి, రాధక్క, జంగిటి అంజయ్య, గోపాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, మాజిద్, మల్లేశ్, పిట్టల రాజేశ్, సొడ మహేశ్ బచ్చన్నపేటలో పాడిపరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య మండల అధ్యక్షుడు పుర్మ జోగిరెడ్డి, 50మందిపాడి పరిశ్రమ సభ్యులు పాల్గొన్నారు.